ప్రజల మాట ప్రగతి బాట

మిర్యాలగూడ నియోజకవర్గం



ఎన్నికల అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కర్ణన్

## ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కర్ణన్

మిర్యాలగూడ, నవంబర్ 24: శాసనసభ ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కర్ణన్ అధికారులకు సూచించారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను ఆయన పరిశీలించారు. ఎన్నికల సామగ్రిని భద్రపరిచిన గదిని ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. బ్యాలెట్ యూనిట్లు పెండింగ్‌లో ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కంట్రోల్ యూనిట్‌లో అభ్యర్థుల నమోదును వారి ఏజెంట్ల సమక్షంలో చేసి వారందరికీ అవగాహన కల్పించాలని ఆదేశించారు. రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో ఏజెంట్లు, ఇంజనీర్లు, సెక్టార్ ఆఫీసర్లు మాక్ పోలింగ్ నిర్వమించి సర్టిఫై చేయాలన్నారు. అన్ని సరి చూసుకున్నాక సంబంధిత ఈవీఎంలపై లేబుళ్లను వేసి ఉంచాలని అన్నారు. అదేవిధంగా రిజర్వ్‌లో ఉన్న ఈవీఎంలు, కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లను కూడా కమీషనింగ్ చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. ఉదయం నుంచే ఎన్నికల సామగ్రిని బూతుల వారీగా పంపిణీకి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రిజర్వుతో కలిపి 328 కంట్రోల్ యూనిట్లు, 658 బ్యాలెట్ యూనిట్లు, 368 వీవీ ప్యాట్ల చొప్పున సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ నియమావళి మేరకు అధికారులు క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. ఆయన వెంట ఆర్‌ఓ చెన్నయ్య, అధికారులు ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన అధికారుల బృందం

అడవిదేవులపల్లి, నవంబర్ 24: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర స్థాయి అధికారుల బృందం శుక్రవారం పరిశీలించింది. స్టేట్ రిసోర్స్ పర్సన్ సైదిరెడ్డి పాఠశాల ప్రార్థన సమయానికి ముందే హాజరై అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లి బోధనా విధానాన్ని పరిశీలించారు. పాఠశాలలో ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమ అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. సలహాలు, సూచనలు చేశారు.



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న స్టేట్ రిసోర్స్ పర్సన్ సైదిరెడ్డి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**KIDNY STONES**

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |

# బీఆర్ఎస్ సర్కారులోనే మైనారిటీల సంక్షేమం

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, నవంబర్ 24: బీఆర్ఎస్ సర్కారులోనే మైనార్టీల సంక్షేమం అని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రామచంద్రగూడెం, సీతారాంపురం, షాబునగర్ ప్రాంతాల్లోని మసీదు ప్రాంగణాల్లో ముస్లిం మైనార్టీలను ఎమ్మెల్యే భాస్కర్‌రావు కలిసి ముస్లిం మత పెద్దలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ మైనార్టీలను సీఎం కేసీఆర్ కంటికి రెప్పలా కాపాడుతున్నారని తెలిపారు. మైనార్టీల విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలను ఏర్పాటుచేసి, విదేశీ విద్యకు సాయం అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధికి అండగా నిలవాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ బంటు శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఖాజా మోయినొద్దీన్, మదార్‌బాబా, జొన్నలగడ్డ రంగారెడ్డి, జడ్పీకోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, కరీం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మగ్ధుంపాషా, మత పెద్దలు పాషా, అహ్మద్‌చావుష్, ముఫ్తీ ఇమ్రాన్, ముఫ్తీ అక్రమ్, కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడలో ముస్లిం మైనార్టీ మత పెద్దలను కలిసిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



మిర్యాలగూడలో గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

### బీఆర్ఎస్‌లో ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడి చేరిక

మిర్యాలగూడ నియోజకవర్గ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు సామ వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయుడు పోతురాజు ప్రవీణ్‌కుమార్ శుక్రవారం పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే భాస్కర్‌రావు బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి చేరుతున్నట్లు తెలిపారు. నిమ్మల నవీన్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, పోకల రాజు, భిక్షంగౌడ్, సుందర్, సామ చిన్నవెంకన్న పాల్గొన్నారు.

# ప్రార్థనా స్థలాలకు ప్రత్యేక నిధులు కేటాయించినది బీఆర్ఎస్సే



ముస్లిం మైనార్టీల మతపెద్దలను కలిసిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తనయులు నల్లమోతు చైతన్య, సిద్ధార్థలు



మిర్యాలగూడలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు సతీమణి నల్లమోతు జయ

- ఎమ్మెల్యే నల్లమోతు తనయులు చైతన్య, సిద్ధార్థ

మిర్యాలగూడ, నవంబర్ 24: ప్రార్థనా స్థలాలకు ప్రత్యేక నిధులు కేటాయించినది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని నల్లమోతు భాస్కర్‌రావు తనయులు నల్లమోతు చైతన్య, సిద్ధార్థ అన్నారు. శుక్రవారం పట్టణంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి పలు మసీదుల్లో ముస్లీం మైనార్టీలను కలుసుకొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ కానుకలు అందిస్తున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. మైనార్టీలు కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే భాస్కర్‌రావును గెలపించాలని వారు కోరారు. పట్టణంలో రూ.35.10లక్షలతో ఈద్గాలు, మసీదులు, ఖబరస్తాన్ ప్రహరీల మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు.

### భాస్కర్‌రావును గెలిపించాలి

మిర్యాలగూడ : నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావును గెలిపించాలని ఆయన సతీమణి నల్లమోతు జయ ఎన్నికల ప్రచారం చేపట్టారు. శుక్రవారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ, సీతారాంపురం కాలనీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. మొదటగా ఆమె వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. కరపత్రాలను పంపిణి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మగ్ధుంపాషా, కౌన్సిలర్లు మలగం రమేష్, చీదళ్ల సత్యవేణి, వెంకటేశ్వర్లు, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలు సీఎం కేసీఆర్ వెంటే..

- డీసీఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి

దామరచర్ల, నవంబర్ 24: ప్రతి పక్షాలు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు సీఎం కేసీఆర్ వెంటే ఉన్నారని డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వీర్లపాలెంలో ఆయన ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలతో కలసి ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివ రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని అన్ని సీట్లలో బీఆర్ఎస్ అభ్యర్థులే గెలుస్తారని జోస్యం చెప్పారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

### బీఆర్ఎస్‌కు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా మద్దతు

మిర్యాలగూడ : మిర్యాలగూడ అభివృద్ధి ప్రదాత, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావుకు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా మద్దతు తెలుపుతుందని సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మొండికత్తి లింగయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన నల్లమోతు సిద్ధార్థతో కలిసి మాట్లాడారు. దళితుల అభ్యున్నతికి నల్లమోతు భాస్కర్‌రావు అహర్నిషలు కృషి చేసినందున ఎన్నికల్లో భాస్కర్‌రావును గెలిపించుకుంటామన్నారు. జిల్లా నరేందర్, ఎల్లయ్య, యాదయ్య, శ్రీను, ఆనంద్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



వీర్లపాలెంలో ప్రచారం చేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి